# శ్రీ రమణ జ్యోతి

జూలై 2018

# Sri Ramana Jyothi

July 2018


ఈ సంచికలో ...

IN THIS ISSUE ...


| | | | |
|---|---|---|---|
| 1. | డా॥ కే.యస్. గారి 50వ ప్రసంగం | డా॥ వి. రామదాస్ మూర్తి | 3 |
| 2. | శ్రీరమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు | కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి | 9 |
| 3. | శ్రీరమణ మహర్షి సుచరిత్ర | ఓబులాపురం రామప్రసాద్ | 14 |
| 4. | శ్రీ భగవాన్ పాద సన్నిధిలో | జి. శ్రీహరిరావు | 23 |
| 5. | అవస్థాత్రయ విచారణ | డా॥ వి. రామదాస్ మూర్తి | 25 |
| 6. | The Unity of Surrender and Self-Enquiry-Part 3 | Prof. K. Swaminathan | 30 |
| 7. | The Highest Form of Upasana | V. Krithivasan | 35 |
| 8. | 'Aham Suryosmi' | | 39 |
| 9. | Glimpses of Sri Ramana Maharshi | Postmaster Raja Iyer | 40 |
| 10. | The Three Bodies | | 44 |
| 11. | Miracles and Bhagavan | N.N. Rajan | 50 |



శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు : కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్

(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)

**Editorial Board:** Telugu: **Dr. V. Ramadas Murthy, Malladi Phanimala, Katravulapalli Subbalakshmi**
English: **V. Krithivasan, N.S. Ramamohan, Sneha Choudhury**

# సంతృప్తి సుఖానికి మార్గం

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 50వ ప్రసంగం

తెలుగు అనువాదం: డా॥ వి. రామదాస్ మూర్తి

## ధనార్జనే జీవిత ధ్యేయమా?

పూజ, జప, ధ్యానాలు చేస్తూ సత్సంగాలలో పాల్గొంటే, దేవుడు మనకు కావలసినది అనుగ్రహిస్తాడని అనుకుంటాం. అప్పుడప్పుడు మనకు కావల్సినవి లభిస్తాయి. కొన్నిసార్లు అలా జరగదు. అలాంటప్పుడు, అన్నీ చేసినప్పటికి, దేవునికి దయ లేదని భావిస్తాం. ఏవీ చేయని వాళ్ళకు అంతంత ఎక్కువగా అన్నీ ఇస్తున్నాడే అనుకొంటూ, దేవుని న్యాయ బుద్ధిని గురించి కూడ అనుమానాలు వ్యక్తం చేస్తాం. దాంతో, దేవుడిని మార్చే ప్రయత్నం చేస్తాం. అదే గురువును నమ్ముకుని వుంటే, క్రొత్త గురువును ఆశ్రయించాలని నిశ్చయించుకుంటాం. మొత్తం మీద దేవుని నుండి మనకు కావల్సినదేదో రాబట్టుకోవాలన్నదే మన ఉద్దేశ్యం. నేను సంపన్నుడిని కావాలి, నా కుటుంబం అభివృద్ధి చెందాలి, నాకు పేరు, ప్రఖ్యాతులు రావాలి, ఇవే ఆలోచనల్లో ఉంటాం. అనుకోకుండ పెద్ద దురదృష్టం ఎదురైతే, అసలు దేవునిపై నమ్మకమే పోతుంది. ఇది సాధారణ మానవ నైజం. రోజంతా అటూ ఇటూ పరుగెడుతూ, సమయం లేకుండ పోతుంది. అయినప్పటికీ, మనం ఆశించినంత మేర సంపాదించలేము. అలా జీవితం మొత్తం ధనార్జన ప్రయత్నాలతోనే సరిపోతుంది.

కొంత ధనం సంపాదించడంతో వ్యక్తి పడే పాట్లు ముగియవు. సంపద మరింత పెంచుకొనే దిశలో దృష్టి మరలుతుంది. దానికి ప్రయత్నాలు మొదలౌతాయి. ఒకవైపు సరిగ్గా తిండి, నిద్ర లేక పోవడం, సంపద ఎక్కువ చేయడానికి మార్గాలు వెతకడం మరొకటి. ఇక ఆర్జన వుండే పదవులను వెదకడం లేదా పదవులు ఆశించేవారికి సహాయపడి, అలాగ వారి ద్వారా తరువాత సంపాదించుకోవాలని అనుకోవడం. ఆ తరువాత పదవుల కోసం ప్రత్యక్షంగా ప్రయత్నించడం, ఇలా అంతులేని శ్రమ, శిరోవేదన. సంపాదించిన దానిని ఎలా కాపాడుకోవాలి? ఎక్కడ మదుపు పెట్టాలి? జాగ్రత్తగా వుంటుందా? సమాజంలో పరపతి పెంచు కోవాలన్న తపన.

## ధోరణి ఇతర రంగాలకూ వ్యాపిస్తుంది

మతపరమైన విషయాలలోకి కూడ ఈ దురాశ పాకుతుంది. ధనమున్నవారు మతపెద్దలపై కూడ ప్రభావం చూపగలరు. అంటే వారు జ్ఞానులని కాదు. ఏ మఠమో, మరేదో సంస్థలకు సంబంధించిన వాళ్ళో అయివుంటారు. వాళ్ళు విద్యా సంస్థలో, మఠాలో స్థాపిస్తూ డబ్బులు వున్నవారి మీద ఆధారపడి వుంటారు. అలాగ ధనంతో ఇతరులపై అదుపు సంపాదించే ప్రయత్నం చేస్తాం. రాజకీయాలలో భాగం లాగ ఇవన్నీ సాగిపోతుంటాయి. అదే సమయంలో ఒక పార్టీకి మద్దత్తు చూపితే, ఆ ప్రభుత్వం పడిపోయి నప్పుడు ఎలాగ అన్న భయం మరొకవైపు తొలుస్తుంది.

అలాగే, సాహిత్య, పాండిత్య రంగాలలో, గ్రంథాలు, పురాణాలు, శాస్త్రాలను పఠిస్తూ గడపడం మరొక కోణం. అన్నీ తెలిసినవాడని ఇతరులు మెచ్చుకుంటే సంతోషం. మరింత ప్రగతి సాధిస్తే ఇంకా మెచ్చుకుంటారని ప్రయత్నిస్తారు. మొత్తం మీద జ్ఞానం కంటే మెప్పుదలకే ప్రాధాన్యం ఇస్తూపోతే, ఎవరైన బాగులేదంటే కృంగి పోతారు. ప్రతి విషయంలో ఇలా స్పర్థ జరిగే అవకాశం వుంది. అద్వైతం మంచిదన్నప్పుడు కొందరు కాదు, ద్వైతం మంచిదని, మరికొందరు కాదు, విశిష్టాద్వైతమంటే మనోక్షోభ, అసంతృప్తి. అంటే, ధనం, విషయ జ్ఞానం, రాజకీయాలు అన్నింటిలోను ఇదే పరిస్థితి ఏర్పడుతుంది. మనతో ఇతరులు ఏకీభవించకపోతే, అహం దెబ్బతింటుంది.

## అసలైనది ఆత్మజ్ఞానం

నిజమైన జ్ఞానుల దగ్గర మనం మామూలుగా భావించే ధనం కాని శాస్త్రజ్ఞానం గాని వున్నట్లు అనిపించకపోవచ్చు. ఉదాహరణకు శ్రీరామకృష్ణ పరమహంస దాదాపు నిరక్షరాస్యులు కాని ఈశ్వర చంద్ర విద్యాసాగర్ వంటి ఉద్దండ పండితుడు ఆయన అండ చేరాడు. భగవాన్ రమణ మహర్షి పెద్దగా చదువుకోలేదు. గీత, ఉపనిషత్తులు వంటివి చదవలేదని వారే చెప్పారు. చదివినది పెరియ పురాణం ఒక్కటే. కాని ఆయన వద్దకు ఎంతో గొప్ప వాళ్ళు, డా॥ రాధాకృష్ణన్ వంటి వాళ్ళు వచ్చి సందర్శించుకున్నారు. అలా ఎందుకు జరుగుతుందంటే, మనం సాధారణంగా బుద్ధి, మనసుకు సంబంధించిన లౌకిక విషయ పరిజ్ఞానాన్ని మాత్రమే జ్ఞానంగా గుర్తిస్తాం.

మరొక విషయం, జ్ఞానిని గుర్తించడం కష్టం. ఎందుకంటే, వారు బయటికి సాధారణ వ్యక్తుల వలె అగపడతారు. ఈ విషయంలో వసిష్ఠుడు శ్రీరామచంద్రునికి కొన్ని ప్రత్యేక సూచనలు చేస్తారు. బాహ్యంగా అందరిలాగే ప్రవర్తించాలి. ఇతరులకు గొప్ప తనాన్ని చాటుకోవలసిన పనిలేదు. కాని హృదయాంతరాళంలో మాత్రం దేని పట్లా, ఇష్టం, మోహం కనబరచకుండ వుండాలి. ఏ కోరికలూ వుండరాదు. బాహ్య విషయాలను మామూలుగా ఒక విధిలాగ చేస్తూ వుండాలి. ఇతరులు మనల్ని సాధారణ వ్యక్తుల్లాగే భావించాలి. భగవాన్ కూడా ఇలాగే ప్రవర్తించారు. మన మాదిరి అందరితోపాటు తినడం, పరిహాసాలాడడం, నిద్రించడం ఇతర నిత్య కృత్యాలను నిర్వర్తించేవారు. కాని శరీర స్పృహ అన్నది లేదు.

అసలైన జ్ఞాని ఆత్మజ్ఞానాన్ని కలిగివుంటాడు. అలాగే, ఆత్మ జ్ఞానాన్ని మించినది లేదని చెబుతాడు. అన్నీ అందులో వుంటాయి. ఇన్ని విధాలైన 'ప్రావీణ్యత'లను కలిగి వున్నప్పటికి, మనం నెమ్మది, విరామం లేకుండ వ్యాకులతతో వుంటాము. ఎంత ఆస్తి, ఎంత సంపద వున్నాయన్న దాని మీద ఆధారపడి వుండదని జ్ఞానులు చెబుతారు. ఉన్న దానిని ఎలా ఉపయోగించు కుంటామన్న దాని మీద ఆధారపడి వుంటుంది. సంసారిక జీవనం గడపవద్దని, సన్యాసులు కమ్మని ఎవరూ చెప్పరు. సంసారిగా వుంటూ కూడ మానసిక ధోరణిలో మార్పులు తెచ్చుకోవాలన్నది అసలైన ఉద్దేశం. కుటుంబ అవసరాలకు అవసరమైనంత వరకు

ధన, సంపదలను చేర్చుకోవచ్చు. కాని ఆ తరువాత కూడ కోరికలను పెంచుకోకుండ, లౌకిక విషయాలపై ఇంకా ఆసక్తిని చూపకుండ, సంతృప్తిగా వుంటే ధ్యానం, జపం, మొదలైన వాటికి చాలినంత సమయం వుంటుంది. వృద్ధాప్యంలో ఎలాగ అన్న చింత దూరమౌతుంది.

కాని జరిగేదేమిటి? భగవంతుని ప్రార్థించేటప్పుడు లేదా జ్ఞానులను దర్శించినప్పుడు కూడ వాళ్ళలాగ ప్రశాంతంగా వుండ డానికి మార్గాన్ని తెలియజేయ మనకుండ లౌకిక వాంఛలను, సమస్యలను తెలుపుకొనడం దురదృష్టకరం. మరింత ధనమిమ్మని, లేదా శక్తులు, వీలైతే క్షుద్రశక్తులను కూడ ఇమ్మని కోరడం అవివేకం. భగవాన్, శంకరాచార్యుల వంటి జ్ఞానులు ధనం వల్ల కలిగే అనర్థాల గురించి ఎప్పుడూ చెబుతూనే వున్నారు. ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయం. దైవధ్యానం, జ్ఞానుల సందర్శనాలతో మనకు జీవితంలో ఇక సమస్యలు రావనుకొంటే, అది నిజం కాదు. సమస్యలు ఎప్పుడో ఒకప్పుడు ఎదురవుతూనే వుంటాయి.

మహాత్ములు తమను ఆశ్రయించినవారికి ఇవ్వగలిగినది ఏమిటి? మనకు సరియైన మానసిక స్థితిని ప్రసాదించి రోజువారీ జీవితంలో కార్యక్రమాలను సవ్యంగా నిర్వర్తించి, సమస్యలను ఎదుర్కొనేందుకు అవసరమైన ధైర్యాన్ని ఇస్తారు. అలాంటి స్థితిని పొందడానికి భగవత్కృప తప్పక అవసరమని కూడ గుర్తుపెట్టు కోవాలి. మానసిక సంతృప్తి కలిగినప్పుడు అవసరాలు, వాంఛల

గురించి విచక్షణా జ్ఞానం కలుగుతుంది. ఏ పరిస్థితులలోనైన ఉన్న దానితో తృప్తి చెంది, జీవితకాలం మొత్తం అవీ, ఇవీ, కోరు కొంటూ, దురాశకు లోనుకాము. కుచేలుడు అలాంటి సంతృప్త మనస్కుడు.

**శరణాగతి**

శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్పినట్లు, తనను పూర్తిగా శరణాగతి చెందినవారి యోగక్షేమాలు మొత్తం భగవంతుడు తానే చూసు కుంటాడు. భగవాన్ విషయంలో, ముందుగా ఏ ప్రణాళిక లేకుండ తిరువణ్ణామలైలోని అరుణాచలేశ్వరుని కోసం బయలుదేరిన ఆయనకు ఆకలి, దప్పులను లేకుండ చేసి తన ఒడిలో చేర్చు కొన్నాడు. సంపూర్ణ శరణాగతి ఫలితమే అది.

లౌకికపరమైన వస్తువులను అలా కోరుకొంటూ పోతుంటే సంతోషం లభించదు. మనం సంపూర్ణ సంతృప్తిని కనబరచి, అనవసర కోరికలను దరిజేరనీయకుండ, అవసరాల వరకు పరిమితం చేసుకోవాలి. ప్రస్తుతకాలంలో, ఇది వినియోగదారుల సమాజమని, వస్తుసేకరణ ముఖ్యమని అనడం అవివేకమే అవుతుంది. మన సంప్రదాయం, మన మునులు, జ్ఞానులు బోధించినవి గమనించి, ప్రలోభాలకు వశం కాకుండ సంతృప్తికర జీవితం గడిపితే సుఖశాంతులు తప్పక లభిస్తాయి. అది గ్రహించ డానికి భగవంతుని కృప, గురువు యొక్క కరుణ కలిగి వుండాలి. ప్రార్థిస్తే, వారు మనకు అటువంటి మానసిక స్థితిని అనుగ్రహిస్తారు.

* * *

# రమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు
# **ఎమ్. శివప్రకాశం పిళ్ళై**

భగవాన్ రమణమహర్షి తత్వాన్ని సూటిగా ప్రపంచానికి అంద జేసిన మహానుభావులు శివప్రకాశం పిళ్ళైగారు. వారు 1875లో జన్మించారు. వేదాంతంలో ఉన్నత విద్యను అభ్యసించి ఆ తరువాత రెవెన్యూ శాఖలో పనిచేశారు. ఆఫీసులో సింహంలా వుండే ఆయన భగవాన్ సమక్షంలో ఒక పెంపుడు పిల్లవలె ఉండే వారు. భగవాన్ దగ్గర చొక్కా లేకుండ, చేతులు కట్టుకొని చివరి వరుసలో నుంచున్న పిళ్ళైగారిని చూసిన భక్తులు వారిని ఒక చదువురాని పల్లెటూరివాడిలా భావించేవారు. ఆయన కళాశాలలో చదువుకునే రోజుల్లోనే 'నేనెవరిని' అని విచారణ జరుపుతుండే వారు. కాని ఆ విచారణ నిలకడగా వుండేది కాదు. యాదృచ్ఛి కంగా 1902 సం॥లో భగవాన్‌ను విరూపాక్ష గుహ వద్ద దర్శించారు.

మొదటి కలియకలోనే భగవాన్ పట్ల ఆకర్షితులైన పిళ్ళై భగవాన్‌ను గురువుగా గ్రహించారు. నాటి నుండి వారి అడ్డంకులు సూర్యోదయంతో అదృశ్యమయ్యే పొగమంచులాగ మాయమై పోయాయి. పరమాత్మ కరుణతో మానవ రూపం ధరించి శ్రీరమణ అనే పేరుతో అరుణాచలం వద్ద వెలిశారని ప్రగాఢంగా విశ్వసించారు. భగవాన్ సన్నిధికి చేరిన పిళ్ళై వెంటనే "స్వామీ! నేనెవరు?" అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు భగవాన్ సమాధానం ఆయనకు ఉపదేశ రూపంలో అంది, తద్వారా అది సమాజంలోని

సాధకులకు వరంగా మారింది. తత్వాన్ని గురించి మొదట 14 ప్రశ్నలను, తరువాత ఇంకొక 14 ప్రశ్నలను, అంటే మొత్తం 28 ప్రశ్నలను పిళ్ళైగారు భగవాన్‌ను అడిగారు. వీటికి సమాధానాలను భగవాన్ పలక మీద, ఇసుక మీద వ్రాసేవారు. వెంటనే అవి తుడిచివేయబడేవి. అందుకే, పిళ్ళైగారు తన జ్ఞాపకశక్తితో ఆ ప్రశ్న - సమాధానాలను తిరిగి వ్రాయడంతో అది 'నేనెవరు' అనే గ్రంథంగా రూపుదిద్దుకుంది. ఈ గ్రంథం ప్రపంచంలోని సాధకులందరికి సందేహాలను ఇప్పటికీ తీరుస్తూ మకుటాయమానంగా విరాజిల్లుతోంది.

పిళ్ళైగారి మాటల్లో 'నేనెవరు?' గ్రంథ సారాంశం క్లుప్తంగా:

1. మనసు అనేది కేవలం ఆలోచనల సముదాయం. అదే ప్రపంచంగా రూపం దాలుస్తుంది. అంటే మనసు ఆత్మ నుండి బాహ్యంలోకి వచ్చినప్పుడు ప్రపంచం గోచరించి ఆత్మ మరుగున పడుతుంది. కాని మనసు అంతర్ముఖమైనప్పుడు ఆత్మలో మునిగి ఆత్మసాక్షాత్కారం అవుతుంది.

2. నీవు అంతర్ముఖుడైనప్పుడు ఆలోచనలకు మూలమైన సంస్కారాలు క్రమక్రమంగా క్షీణించి చివరకు అవన్నీ నశించి పోతాయి. అప్పటివరకు ఆత్మ విచారణ సాగుతూనే వుండాలి. ఉదాహరణకు - కోటలో దూరిన శత్రువులందరినీ చంపేస్తేనే కోట నీ వశమౌతుంది. అలాగే, నీలోని ఆలోచనలన్నింటిని విచారణతో అణచివేస్తేనే నీకు ఆత్మసాక్షాత్కారమౌతుంది.

నిరంతరం మనసును అంతర్ముఖం చేసి ఆత్మగా వుండటమే ఆత్మ విచారణ.

3. ఎడతెగకుండ 'నేనెవరను'? అని జరిపే ఆత్మవిచారణ ద్వారా నిన్ను నీవు తెలుసుకొని ముక్తినొందుతావు. నిజమైన 'నేను' లేదా 'ఆత్మ' అనేది ఈ శరీరం, జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలు, ప్రాణము, మనసు అనేవి కావని విచారణలో తెలుసుకుంటావు. అలా విచారణ చేస్తూ, ప్రతి ఒకదానిని నేను కాదని గ్రహించడంతో చివరకు మిగిలేదే చైతన్యం లేదా ఎఱుక అని తెలుసుకుంటావు. అదే నిజమైన 'నేను' లేదా 'ఆత్మ'. దాని స్వభావం సత్, చిత్, ఆనందం.

పిళ్ళైగారు భగవాన్ చెప్పిన ఉపదేశాన్నంతటినీ పాటించారు. సాధకులు ఎలా అంతర్ముఖులై సత్యాన్వేషణ కొనసాగించాలో ఆయన చేసి చూపించి భగవాన్ ఉపదేశానికి ప్రతిరూపంగా నిలిచారు. అంటే, భగవాన్ ఉపదేశాన్నంతటిని సంపూర్ణంగా అవగాహన చేసుకొని ఆచరణలో పెట్టారు. వాటిని అంతరంగంలో మనస్ఫూర్తిగా ఆచరిస్తే చాలునని, బాహ్య వేష, భాషల్లో మార్పులు చేయవలసిన అవసరం లేదని, అదే భగవాన్ ఉద్దేశం అని పిళ్ళైగారు సంపూర్ణంగా అర్థం చేసుకున్నారు.

పిళ్ళైగారు తరచుగా భగవాన్‌తో బాటు ఉండేవారు. అలా గురువు సమీపంలో ఉండటం వలన భగవాన్ యొక్క బోధనలను జీర్ణించుకోవడంతో ఆయన ఆధ్యాత్మిక పరిపక్వత పరిణతి చెందింది. ఆయన ఉద్యోగాన్ని వదిలి పూర్తిగా ఆత్మవిచారణలో

గడపాలని అనుకున్నప్పటికి, భగవాన్ అనుమతి లభించక కొంత కాలం ఉద్యోగంలోనే ఉన్నారు. అటు తరువాత కొంత కాలానికి “తానిక ఉద్యోగం చేయలేనని, పనిలో ఉండే సమయంలో ఆత్మ విచారణలో మునిగిపోతుండడంతో ఉద్యోగ విధులను సరిగా నిర్వర్తించలేక పోతున్నా”నని భగవాన్‌తో మొర పెట్టుకోవడంతో భగవాన్ అనుమతిని పొందగలిగారు.

దీనితో ఆనందంగా తమ స్వగ్రామానికి వెళ్ళి సాధన కొనసాగించారు. అక్కడ పురాతనమైనటువంటి ఒక వినాయక గుడిలోను, ఇంకా దగ్గర్లో వున్న అడవికి వెళ్ళి ఏకాంతంగా ఉంటూ నిరంతరం ఏకధాటిగా ఆత్మవిచారణ చేసేవారు. ఆ సమయంలో వారు అనేకమైన ఆధ్యాత్మిక అనుభూతులను పొందారు. అప్పుడప్పుడు భగవాన్ వద్దకు వెళ్ళేవారు. వెళ్ళిన ప్రతిసారి అక్కడ 15 రోజుల పాటు ఉండటంతో గురువు సమక్షంలో ఆత్మవిచారణ ఇంకా ఎక్కువ స్థాయిలో జరిగేది. అమితమైన ఆనందపారవశ్యంలో మునిగినవారు భగవాన్‌పై అనేక పద్యాలు వ్రాసేవారు. భగవాన్ వాటిని ఎంతగానో మెచ్చుకోవడమే గాకుండ వాటిలో కొన్నింటిని నిత్యపారాయణంలో చేర్చారు.

భగవాన్‌తో గడిపిన తన అనుభవాలను పిళ్ళైగారు కవితల రూపంలో వ్రాయడంతో అదంతా ‘శ్రీరమణచరిత అహవల్’ అనే కవితాసంపుటిగా రూపుదిద్దుకుంది. 1923 సం॥లో అది ప్రచురించబడింది. ఎప్పుడూ తన కవితల్లో ఆయన “అయ్యా, తమ ఉపదేశం పాటించే శక్తిలేని వాడిని, అందుకు మీరు

అనుగ్రహాన్ని నా మీద చూపించండి'' అని పదేపదే తనను తక్కువ చేసుకుని చెప్పుకొనేవారు. దానికి అర్థం ఆయన తక్కువ కాదని, ఇతరుల విలువను పెంచడానికి తమను తాము తగ్గించుకొని చెప్తున్నారని, ఈ విధంగా అలాంటి మహాత్ములందరూ సాధకులను హెచ్చరిస్తూ, మార్గనిర్దేశం చేస్తారని భగవాన్ అంటుండేవారు. లోగడ ఆదిశంకరులు, ఇంకా ఇతర మహాత్ములు కూడ వాళ్ళను తక్కువ చేసుకొని చెప్పడంలోని అంతరార్థం ఇదేనని భగవాన్ స్పష్టపరిచేవారు.

పిళ్ళైగారు చివరి వరకు ఎంతో పవిత్రంగా నిరాడంబరంగా, అణకువ, నిజాయితీతో జీవించారు. ఆఖరి దశలో కూడ ఆయన ఆత్మ పరిపక్వత పూర్తిస్థాయిలో అలాగే ఉండడంతో వారి శరీరం బంగారంలా మెరిసిపోతుండేది. 1948 సం॥లో ఆయన దేహాన్ని విడిచారు. ఈ వార్త తెలియగానే భగవాన్ తమిళంలో ''శివ ప్రకాశం శివప్రకాశమానార్'' అని అన్నారు. అంటే 'శివప్రకాశం శివునిలో ఐక్యమయ్యారు'' అని అర్థం.

- సేకరణ: కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి

ఆధారాలు: శ్రీరమణ మహర్షితో ముఖాముఖి

రమణ పెరియ పురాణం

# శ్రీ రమణ మహర్షి సుచరిత్ర

(గత సంచిక తరువాయి) ఓబిళాపురం రామప్రసాద్

## అరుణాచలమే స్థిర నివాసం

ఆత్మవిచారమనే ఆత్మసాక్షాత్కార సాధనా క్రమం యోగ వాశిష్టం వంటి పురాతన అద్వైత గ్రంథాలలో వివరించబడిందే. ఈ కాలానికి అనువైన విధంగా రూపొందించబడిన దాన్ని రమణులు సుమారు వందేళ్ళ క్రిందట సాధకుల ప్రయోజనార్థం సలహాల రూపంలో అందించారు. పరమశివుని ప్రతిరూపంగా భావింపబడే పవిత్ర అరుణగిరి, కొన్ని వేల సంవత్సరాల నుంచి ఒక యాత్రా స్థలంగానే కాక, ఆధ్యాత్మిక అభ్యాసకేంద్రంగా పేరు పొందింది. అనేక సాధు సత్పురుషులు ఈ పర్వతాన్ని దర్శించి, దానిలోని గుహలలో సాధనలు చేసి ప్రయోజనాలను సిద్ధింప జేసుకున్నారు. గురుముత్తం నుంచి బ్రాహ్మణ స్వామి అరుణ గిరికి తన మకాం మార్చారు. అక్కడ ఒక గుహ నుంచి మరొక గుహకు మారుతూ తన ధ్యాన, ఆధ్యాత్మిక సాధనలు తీవ్రం చేస్తూ, భావ సమాధిలో ఎక్కువ సమయాన్ని కేటాయించేవారు.

ఆయనలో పూర్వం అప్రయత్నంగా, అకస్మాత్తుగా కలిగిన 'ఆత్మ విచారం' (నేనెవరిని?) సహజ నిర్వికల్ప స్థితికి మార్గం సుగమం చేసింది. అరుణాచల పర్వతం ఆయనకు ఆధ్యాత్మిక కేంద్రమైంది. ఈశ్వరుని హృదయస్థానమైన ఈ అరుణగిరి యొక్క జ్యోతిర్లింగ దివ్యకాంతులు రమణస్వామిపై ప్రసరిస్తుండేవి. ఉపన్యాస ధోరణి లేకుండ ఆధ్యాత్మిక సందేహాలకు క్లుప్తంగా, సూటిగా, సమాధానాల నిచ్చేవారు. ఒక్కోసారి సాధకుల ఆసక్తికరమైన

ప్రశ్నలకు కేవలం మౌనం వహించి, ఆ నిశ్శబ్దంలోనే, వారి సందేహాలకు జవాబు పంపే తపస్సంపద ఆయనలో ఉండేది. ఇది ఆయనలోని ఒక ప్రత్యేక, నిగూఢ స్పందనాప్రక్రియ. కుల, మత, వర్గ, లింగ, స్థాయీ విచక్షణలు లేక దేశ, విదేశీయులకు సూచనలు, సహాయాలను సాదరంతో అందించేవాడు. కొన్ని సందర్భాలలో సాధకులకు తన కటాక్ష వీక్షణాలతోనే, వారికి ఇంకా ఉన్నత ఆధ్యాత్మ స్థితిని అనుగ్రహించి, తరింపజేసేవారు. ఆత్మజ్ఞానం తెలిసినవాడే సరియైన సద్గురువని ఆయన అమూల్య అభిప్రాయం. జిజ్ఞాసువులకు స్వామి ప్రసాదించిన జవాబులే "శ్రీరమణగీత"గా బహుళ ప్రాచుర్యం పొందాయి. ఉన్న స్థితి నుంచి, అత్యున్నత స్థితికి ఎట్లా ఎదగాలో తెలిపేదే ఆధ్యాత్మిక తత్వ చింతన. అన్ని అన్న, వస్త్ర, వైద్య మొ॥ దానాల్లోనూ జ్ఞాన దానం మిన్న అని పెద్దలు, పూర్వీకులు, ఋషులు, సాధు సత్పురుషులూ చాటి చెబుతారు. ఎందుకంటే, సాధారణ దానాలు గ్రహీతకు తాత్కాలిక ఉపశమనం కలిగిస్తే, అసాధారణ ఆధ్యాత్మిక జ్ఞానదానం శాశ్వతానందాన్నిస్తుంది. క్లిష్ట ఆధ్యాత్మిక సమస్యలను సులభశైలిలో పరిష్కరించటం శ్రీరమణస్వామి ప్రత్యేకత.

**భగవాన్ శ్రీరమణ మహర్షిగా గుర్తింపు**

విరూపాక్ష గుహకు వచ్చిన స్వామి రమణుడు శిష్యులతో, సాధకులతో, గిరి ప్రదక్షిణ చేస్తూ, అష్టోత్తర శత శ్లోక మధుర పద కవిత "అక్షరమణమాల' రచన చేయడానికి తగిన ప్రేరణ కలిగింది. ఇవి గిరీశునికి, సాధకునికి మధ్య సూక్ష్మమైన, భావ గర్భితమైన పరస్పర ఆధ్యాత్మిక భావపరంపరా వీచికలు. ఒక

విధంగా, ఈ పవిత్ర కవిత మధురభక్తి గేయసంపుటిగా గుర్తింప దగినది. ఈ గీతావళి చాలా ప్రాచుర్యం చెంది, ముఖ్యంగా కార్తీక మాసంలో దీపోత్సవ ప్రార్థనా గీతంగా ప్రసిద్ధి పొందింది. ఆ రోజు గిరిశిఖరం మీద గొప్ప దీప జ్యోతి వెలుగుతుండగా లక్షల కొద్ది భక్తులు, సాధకులు, అరుణాచలం కొండ చుట్టూ ప్రదక్షిణ చేస్తూ, పాడుతూ తన్మయత్వం చెందుతారు.

ఈ పవిత్రగిరి గుహలలో స్వామి నివాసమున్న కాలంలో, అనేక సాధకులు వారి వద్దకు చేరి తమ ఆధ్యాత్మిక సందేహ నివృత్తి చేసుకునేవారు. వారిలో, శ్రీ గంభీరం శేషయ్యర్, శ్రీ శివ ప్రకాశం పిళ్ళై, యోగి, సంస్కృత పండితుడు, కవీశ్వరుడైన శ్రీ కావ్యకంఠ గణపతి ముని శాస్త్రి, ప్రధానంగా పేర్కొనదగిన వారు. వీరందరూ ఆత్మవిచార, ఆధ్యాత్మిక అంశాలపై స్వామివారితో విశేష చర్చలు జరిపి, ఆ ఆధ్యాత్మిక అమృత ప్రవాహంలో మునకలేసిన వారు. శ్రీ గణపతి ముని, స్వామి జ్ఞాన జలనిధిని గుర్తించి, "భవిష్యత్తులో బ్రాహ్మణస్వామి భగవాన్ శ్రీరమణ మహర్షిగా గుర్తింపబడుదురు గాక" అని ప్రకటించారు. గణపతి ముని తమ "భగవాన్ స్తుతిమాల" రచనలో నలభై శ్లోకాలతో శ్రీరమణ మహర్షి మహత్వాన్ని వర్ణించారు. సామాన్యునికి బాహ్య ప్రపంచం ఎంత ఆకర్షణీయమో, సాధకునికి అంతరంగ శోధనం అంతే విలువైనది. మహత్తరమైన అనుభవాలను సాధకుడు ధ్యానంలో దర్శిస్తాడు. ఆత్మానందాన్ని పొందిన రమణ మహర్షి వంటి వారు, సాధకులకు సర్వదా మార్గదర్శనం చేస్తుంటారు. అంచేతనే వారు ఎప్పుడూ సాధకులతో పరివేష్టించబడి ఉంటారు. మానవ అంతరంగంలోనే సత్యం నివాసం, అదే శివం, సుందరం.

భగవాన్ రమణ, గణపతి ముని చాలా సన్నిహితులుగా ఉండేవారు. భగవాన్, మునిని 'నాయనా' అని సంబోధించే వారు. తరువాతి భక్తులలో రామసామి అయ్యర్, కష్టాల కడలిలో ఉన్న ఎచ్చమ్మాళ్ అనే మహిళ, ఆర్కాట్ జిల్లా పోలీస్ ఉద్యోగి, ఆంగ్లేయుడు హంఫ్రీ, లండన్ నివాస పత్రికా విలేకరి పాల్ బ్రంటన్, స్వామి రామదాస్ (ఆనందాశ్రమ వ్యవస్థాపకుడు), హరివంశలాల్ పూంజా (పాపాజీ). ఈ ప్రముఖ సాధకులే కాక, మరికొందరు ప్రధాన అనుచరులు కూడ పేరు గడించినవారే.

ప్రఖ్యాత బ్రిటన్ నవలా రచయిత సోమర్‌సెట్‌మాం, మేజర్ ఛాడ్‌విక్, హెన్రీ కార్టియయర్ బ్రెస్సన్-ఫ్రాన్స్ దేశపు గొప్ప ఛాయాగ్రాహకుడు; రామకృష్ణ మఠాధిపతులు, మన దేశంలోని కొందరు మహారాజాలు, పేరుమోసిన రచయిత డేవిడ్ గాడ్‌మన్ కూడ వున్నారు. తన మూడు మూల గ్రంథాలలో రమణ మహర్షి సన్నిహిత భక్తుల గురించి రచనా చాతుర్యంతో వర్ణించాడు. ఇలాంటి సాధకులు, భక్తులే కాక అనేక వేల సందర్శకులతో భగవాన్ రమణులు తీరికలేని రీతిలో కాలం గడిపేవారు. మహర్షి కృపా విశేషంతో, సహాయంతో శాశ్వతానందస్థితిని చేరుకున్న వారున్నారు.

రమణ మహర్షి మాతకు 1922లో చాలా జబ్బు చేసింది. ఉత్తమ వైద్య సహాయం కూడ పనిచేయలేదు. ఆఖరి క్షణాలు ఆరంభమయ్యాయి. రమణ మహర్షి ప్రేమపూర్వక స్పర్శ ఆమెను అనంత శాశ్వత తీరాలకు చేర్చింది. అంత్యక్రియల తరువాత ఆశ్రమంలోనే ఆమెకు సమాధి (మాతృభూతేశ్వరాలయం) కల్పించ బడింది.

మహర్షికి పశుపక్ష్యాదులంటే బహు ప్రేమ. ఆవులు, ఉడుతలు, మర్కట మార్జాలాలు, శునకాలు, లేళ్ళు, నెమళ్ళు ఆశ్రమంలో తిరుగుతూ మహర్షి ప్రేమానురాగాలకు నోచుకున్నాయి. వాటిని మనుషులతో సమానంగా చూచేవారు మహర్షి. పిల్లలంటే దయ, శ్రద్ధ, ఆదరణ, ఆప్యాయతలు ఉండేవి మహర్షి వారికి. భక్తుల సంతానం కొంతమంది ఆశ్రమంలో నివసించేవారు.

గిరిప్రదక్షిణ అరుణాచల సందర్శనంలో ప్రధానాంశం. 14 కి.మీ. గల అరుణగిరి చుట్టు బాటలో రమణ మహర్షి మెల్లగా అడుగులేస్తూ, శ్రద్ధ, జాగరూకతతో సాగిపోతూ, భక్తులను, శిష్యులను కూడా అదే విధంగా భక్తితో నడవమని సలహా ఇచ్చేవారు. తోవ వెంబడే ఉన్న ఓషధ మొక్కలు, పూలచెట్లు నుంచి వచ్చే గాలిని పీలుస్తూ మందగమనంతో వెడితే, భౌతికంగా ఆరోగ్యం, ఆధ్యాత్మికపరంగా కూడ అనుచరులకు మేలు చేకూరుతుందని ఆయన అభిప్రాయం. ఈనాటికీ అసంఖ్యాక ప్రజానీకం ఈ పర్వతమార్గం చుట్టూ కాలినడకన భజనలు, కీర్తనలు, మహర్షి రచనలను గానం చేస్తూ ప్రదక్షిణ చేస్తారు.

**ఆత్మ విచారం "నేనెవరు?"**

మహర్షి ఉపదేశామృతం: పరమాత్మకు లేదా అంతర్యామికి లేదా సద్గురువుకు పూర్తిగా శరణాగతి చేస్తూ, ఆత్మసాక్షాత్కారానికి దారిచూపే ఆధ్యాత్మికతతో కూడిన ఆత్మవిచారం చేయమనటం మహర్షి ఉపదేశాలలోని ప్రధానాంశం. మనలో ప్రతివారిలో, సత్, చిత్, ఆనందం అనేవి అంతర్గతంగా (అవి తెలిసినా, తెలియక

పోయినా) నిబిడీకృతమై ఉన్నాయి. పూర్వజన్మ వాసనల (అమాయక, అజ్ఞాన, అహంకార మమకారాలు, మనో శరీరాల వికారాలు, మొ॥న అవిద్యాభావాలు) వల్ల సచ్చిదానందత్వాన్ని గుర్తించలేక పోతున్నాం. చలన చిత్ర ప్రదర్శనశాలలోని తెల్లతెరపై ప్రేక్షకులు చూచే కదిలే నటీనటుల మిథ్యా ప్రతిబింబాలే మన జీవితాలు. ప్రదర్శన తరువాత, ప్రేక్షకులు చూచే తెల్ల తెరే అసలైన మనస్థితి. మన ఇంద్రియాలకు గోచరమయ్యే ఈ వస్తు ప్రపంచం కూడ తెరమీది బొమ్మలవలె కథవలె, (తెరను కనపడనీయకుండ) మనకు నిజమనే భ్రాంతిని కలుగజేసి, యథార్థమైన లోపలి ఆత్మజ్ఞాన ప్రకాశాన్ని (తెల్ల తెరను) చూడనీయవు. వెండి తెరమీది కథ ముగింపుకు వచ్చినపుడు (అట్లే, మన అజ్ఞాన జీవిత కథ పరిసమాప్తమైనపుడు) తెర కనిపించినట్టుగా, మనం కూడ మనలోని అంతర్జ్యోతిని దర్శించగలుగుతాము. కేవలం చైతన్యమే ఐన అతడు శరీరంతో తాదాప్త్యం చెందటం వల్ల, దేహం కదలిక లన్నీ, తనవే అనుకుంటాడు. అంతేకాని దేహ కదలికలూ, కార్య కలాపాలన్నీ లోపలున్న చైతన్యం (ఆత్మ) వల్లే జరిగేవనీ, అదిలేక పోతే తానులేడనీ, 'తాను' ఆ చైతన్యమనీ తెలియదు.

ఒక పెద్ద వాహనంలో తన సామానుతో ప్రయాణం చేస్తున్న వ్యక్తి మూటను (తన బరువు బాధ్యతలు) వాహనంలో (పరమాత్మ) పెట్టకుండా, తన తలమీద పెట్టుకుంటే ఎంత ప్రయాస పడవలసి వస్తుంది. అలాగే జీవిత సమస్యల విషయంలో కూడ, అంతా తానే చేస్తున్నాననే భ్రాంతికి లోనై కష్టపడతాడు. అదే, సామాను (యోగక్షేమాలు, బాధ్యతలు) వాహనం (భగవంతునికి ఒప్పచెప్పి

- అంటే శరణాగతి చేసి) మీద పెట్టేసి, తాను హాయిగా పడుకుంటే, తనను, సామానును కూడ వాహనం (దైవం) గమ్యస్థానం చేరుస్తుంది. ఈ విధంగా సంసార బరువు బాధ్యతలను పరమేశ్వ రునికి అప్పజెప్పి, (అంటే సంపూర్ణ శరణాగత భావంతో) ఆయన జప ధ్యానాది సాధనలతో కాలం సద్వినియోగం చేసుకోవాలి. జీవన గమ్యమైన శాశ్వతానంద పరమపదానికి స్వామే చేరుస్తాడు. సాధకుడు ఆధ్యాత్మిక అభ్యాసాలు చేసి, ఆత్మ మనో పరిపక్వ దశకు చేరిన తరుణంలో, పరంధాముడు సరియైన సద్గురువును పంపి, ఆయన అనుగ్రహంతో జీవిత అత్యున్నత ధ్యేయానికి మార్గం సుగమం చేస్తాడు. ధ్యాన, సాధనలకు ఎవరూ ఇల్లు విడిచి అరణ్యాలకు వెళ్ళడం, వస్త్రధారణలో మార్పులు ఇలాంటివన్ని అవసరం లేదు. ఉన్నచోటునే ఉన్న స్థితి నుంచి, అత్యున్నతం, తిరిగి రానవసరం లేని స్థితికి కూడ ఎదగవచ్చు.

ధర్మగ్లాని ఏర్పడినప్పుడు, విశ్వప్రభువు తానుగాని, తన ప్రతినిధిని గాని పంపి, ముముక్షువులను తరింపజేస్తాడు. ఆత్మసాక్షాత్కారం పొందిన ఆ ప్రతినిధి వివేకం, జ్ఞానం, దయ, మొ॥న సుగుణ విశేషాలతో, మౌనంగా, వీక్షణ కటాక్షాలతో, క్లుప్త సందేశసారాలతో, సాధకుల జీవన నౌకకు మార్గనిర్దేశం చేసే దర్శకునిగా ఈ లోకంలో ఆవిర్భవిస్తాడు. అల్లకల్లోలంగా ఉన్న ఈ సంసార మహా దుఃఖసాగరాన్ని దాటేందుకు అజ్ఞానాంధకారంలో కొట్టుమిట్టాడుతున్న అభాగ్యులను ఆధ్యాత్మిక చింతనా మార్గం లోనికి తెచ్చి ఉద్ధరించి, తరింపజేస్తాడు. సత్యమైన, నిత్యమైన జీవితాన్ని ప్రసాదించి, బంధించే గొలుసులను త్రెంచి,

అయోమయ స్థితి నుండి కాపాడతాడు. మనసులో లోతైన ప్రశాంతిని దయతో స్థాపించి, సచ్చిదానంద తత్వాన్ని బోధించి, ఆత్మవిచార బాట ద్వారా అంతర్ముఖులనుగావించిన మహా మహునికి ఏ విధంగా ధన్యవాదాలు తెలిపేది, ఆ మహితాత్ముని ఋణం ఏ తీరున తీర్చేది?

**మహర్షి మహా నిర్వాణం:**

అహంకార మమకార రహిత, జీవన్ముక్తునిగా మహర్షి రమణ భౌతిక శరీర ధర్మాలకు, రుగ్మతలకు, ఇతర అనారోగ్య పరిస్థితులకు అతీతులు. తనకు ఏదైనా జబ్బు వచ్చినా అది శరీరానికి సంబందించినదనీ, లేదా ఏదో కలలో జరుగుతున్నట్టుగా భావించి, బాధను ఎప్పుడూ ఎఱుకపరచలేదు. మందులూ, మాకులూ అనవసరం అనేవారు. 1948వ సంవత్సరాంతంలో ఆయన ఎడమ మోచేతికి ఒక కురుపులాంటి పెరుగుదల మొదలైంది. అది క్రమంగా పెరిగి బాధించసాగింది. 1949 సం॥ మొదట్లో వైద్య పరీక్షలో అది పుట్టకురుపు (క్యాన్సర్)గా గుర్తించ బడింది. చాలా బతిమాలుకున్న తరువాత, దాన్ని శస్త్ర చికిత్స ద్వారా తొలగించడమైంది. కాని, (భక్తుల, శిష్యుల) దురదృష్ట వశాత్తు కురుపు తిరగబడింది. గొప్ప వైద్య బృందం వచ్చి పరీక్ష చేసి, ఇది విషమ చర్మ కురుపని, శస్త్ర చికిత్స చాలా అవసరమని, ఇతర రసాయనక పద్ధతులను కూడ ప్రతిపాదించారు, ఈ హడావిడిని చూసిన మహర్షి ‘‘ఎవరూ ఆందోళన పడే అవసరం లేదు. ఈ శరీరమే ఒక వ్యాధి వంటిది. దాన్ని సహజంగా అంతం కానివ్వండి. గోటితో పోయేదానికి గొడ్డలి వాడటమెందుకు?

మందు బట్టతో మోచేతిని కట్టండి చాలు అన్నారు. భక్తులు ప్రార్థనలు ప్రారంభిస్తే ''మంత్రాలకు చింతకాయలు రాలుతాయా?'' అని ఎవరో అంటే భగవాన్లు ''మంచి కార్యక్రమంలో పాల్గొనవచ్చు, ఈ దేహం మిగులు కర్మను అనుభవిస్తూంది'' అన్నారు. ఆశ్రమంలో భక్తుల రాక ఆగలేదు. స్వామి దర్శనమిస్తూనే ఉన్నారు.

ఆఖరి రెండు రోజులు సందర్శకులనందరినీ దయాదృక్కులతో మహర్షి వీక్షించారు. అందరూ ఆయన రచించిన అరుణాచల గేయాన్ని ఏకకంఠంతో "అరుణాచల శివా" అని గట్టిగా ఆలపించ సాగారు. మహర్షి నయనాల నుండి ఆనంద బాష్కాలు జలజల రాలసాగినాయి. తరువాత ఆఖరి ఊపిరి తీసుకొని (ఏప్రిల్ 14, 1950) సనాయాసంగా, ప్రశాంతంగా కన్నులు మూసి శాశ్వత మహా సమాధి చెందారు. ఆ సమయంలో చూపరులందరికీ దక్షిణ దిక్కున ఒక తోకచుక్క (దివ్యజ్యోతి) బయలుదేరి ఉత్తరదిశకు దూసుకొని వెళ్తూ, అరుణాచల గిరి శిఖరం వెనుక అదృశ్యం కావటం కనిపించింది. మహర్షి రమణ విశ్వాంతరాళంలోని తన యథార్థ సన్నిధికి చేరుకున్నారు. పార్థివ శరీరమే కాదు మహర్షి సచ్చిదానంద స్థితి లోని సద్గురువని ఆయన సాధకులు, శిష్యబృందం, సందర్శకులు, ఆత్మానుభవం కలిగిన అనేకుల ప్రగాఢ విశ్వాసం. ఆయన తన భౌతిక దేహాన్ని విడిచిపెట్టారు. కాని శాశ్వతంగా వారి అనుచరుల హృదయాలలో నివాసమై ఉన్నారు. **-ఆధారం: ఆలన్ జేకబ్స్ రచన "శ్రీరమణ మహర్షి"**

# శ్రీ భగవాన్ పాద సన్నిధిలో (At the feet of Bhagavan)

ఆంగ్లమూలం: టి.కె. సుందరేశ అయ్యర్
(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: జి. శ్రీహరిరావు

## అనుబంధము

### తిరువణ్ణామలై - అరుణాచలము

తిరువణ్ణామలై మహాదేవాలయములో ప్రతిష్ఠింపబడిన స్వామి 'అరుణాచలేశ్వరుడు' అని పిలవబడతారు. జగన్మాత పార్వతీ దేవి 'అపీతకుచాంబ'గా ప్రసిద్ధి కెక్కింది. ఆ మహాదేవునికి నిజంగా పేరు అనేదే లేదు. రూపమూ లేదు. భక్తులపై వున్న కరుణతో ఆయన ఒక నామము, ఒక రూపము ధరించారు. అలా ఆయనను చూసుకుంటూ, తలచుకుంటూ భక్తులు తన్మయులవుతారు, తరిస్తారు.

ఈశ్వరుడు తమిళదేశంలో పవిత్ర దేవాలయాలలో సేవింప బడతాడు. ఆ విధంగా ఆ ప్రాంతపు సంస్కృతి ప్రజ్వరిల్లింది. తమిళనాడు పుణ్యభూమిగా ప్రకాశించింది. ఈ దేవాలయాలలో తిరువణ్ణామలై గుడి చాలా విశేషమయినది. ఆ ప్రాంతంలో జ్వాలా రూపమయిన అరుణాచలేశ్వరుని ఆద్యంతాలు కనుగొనే ప్రయత్నం చేసి బ్రహ్మ, విష్ణువులు విఫలమయ్యారు. వారికి సత్యం గోచరించి కర్తృత్వ భావము నశించింది. ఆ దేవతలిద్దరూ పరమ శివుని పూజించిన మొదటిరోజు మహాశివరాత్రిగా ప్రసిద్ధికెక్కింది.

జగన్మాత పార్వతీదేవి చిలిపిగా మహాశివుని కళ్ళు తన అరిచేతులతో మూసినప్పుడు, ప్రపంచము అంధకారములో

మునిగిపోయింది. అమ్మ ఆకతాయి చేష్టకు కుపితుడయిన మహా దేవుడు, దేవిని భూలోకమునకు వెళ్ళి ప్రాయశ్చిత్తముగా తపస్సు చేయమని ఆజ్ఞాపిస్తాడు. జగన్మాత పార్వతీదేవి, అరుణాచలంలో గౌతమ మహర్షి సూచనల ప్రకారము తపస్సు చేశారు. ఈ తపస్సు మధ్యలోనే అమ్మ మహిషాసుర వధ గావించారు. కృత్తికా మాసంలో పౌర్ణమినాడు సదాశివుడు అమ్మ తపోఫలంగా తన తేజోమయ దర్శనం ప్రసాదించారు. అరుణాచలమునకు ప్రదక్షిణ గావించి, శ్రీ పరమశివుని అర్ధ శరీరము గడించుకున్నది అమ్మ పార్వతీ దేవి. ఈ సన్నివేశాన్ని దేశం నలుమూలల నుండీ వచ్చిన భక్తులు ప్రతి సంవత్సరమూ కార్తీక మాసంలో ఘనమైన ఉత్సవంగా జరుపుకుంటారు. అరుణాచల సందర్శనము చాలు భక్తుల మనో వృత్తులనన్నిటినీ అణచి వేయడానికి! ఏకాగ్ర చిత్తంతో దీప దర్శనం చేసుకుంటూ 'హరో హరా' అంటూ కీర్తినతో అరుణాచల ప్రదక్షిణ గావిస్తారు భక్తులు. ఈ భక్తుల ప్రార్థనలు కైలాసంలో వినిపించేలాగా వుంటాయి. ప్రదక్షిణ చేయు భక్తులు తన్మయులై తాదాత్మ్యం చెందుతారు.

భృగుమహర్షి బ్రహ్మ స్వరూపాన్ని తప్ప పరమాత్ముని యితర అవతారాలను గుర్తించరూ, పూజించరు. శక్తి స్వరూపమయిన అమ్మ అనుగ్రహం లోపించి ఆయన కృశించి పోవడంతో, నిలబడ డానికి వీలుగా పరమేశ్వరుడాయనకు మూడవ కాలు ప్రసాది స్తారు. పరమశివుని అర్ధనారీశ్వర రూపాన్ని ఛేదించి, మహర్షి కేవలం ఈశ్వర రూపానికే ప్రదక్షిణ గావించుతుంటారు.

*(మిగతా 29వ పేజీలో)*

# అవస్థాత్రయ విచారణ

(మౌంటెన్‌పాత్ సంపుటి 53, సంచిక-4 (అక్టోబర్-డిసెంబర్ 2016) లో జాన్ గ్రీన్స్ గారి కీవర్డ్ "అవస్థాత్రయ విచార" యొక్క స్వేచ్ఛానువాదం)

(గత సంచిక తరువాయి) - డా॥ వి. రామదాస్ మూర్తి

ఈ విశ్లేషణ వల్ల మనకు తెలియవచ్చేది ఏమిటి?

జాగృతావస్థలో: ''నేను'' వున్నాను. వస్తువులు బాహ్యమైనవి. బాహ్య ప్రకాశం చేతనే తెలియవస్తున్నాయి. 'నేను' ఉనికి బాహ్య విశ్వంలోనే వుంటుంది. వాస్తవికత యొక్క భావన (అది సరియైనది కాకపోయినా) తలెత్తుతుంది. బాహ్య ప్రపంచం వాస్తవమైనదిగా తోస్తుంది. ఇక స్వప్నావస్థలో: 'నేను' వున్నాను. వస్తు విషయాలు అంతరంలో వుంటాయి. లోపలి వెలుగులో ప్రకాశింపబడతాయి. విశ్వం (స్వప్నంలో అగుపడేది) నాలోనే వుంది. ఎందుకంటే నేనే ఈ స్వప్న విశ్వం యొక్క సృష్టికర్తను. బాహ్య విశ్వం ఒక కల మాత్రమే అయివుండవచ్చు. స్వప్నంలో జరుగుతున్న లేదా జరిగిన విషయాలు నిజంగా జరగలేదు. వ్యక్తి స్వప్నం కంటున్నంత కాలం, స్వప్న ప్రపంచం నిజమైన ప్రపంచంగా నమ్మబడుతుంది. ఇంకొక విధంగా చెప్పాలటే, వ్యక్తి జాగృతావస్థలో వున్నంత సేపు మాత్రమే కలలో జరిగిన విషయాలు యథార్థం కావని గుర్తించడం జరుగుతుంది. కాని బాహ్య ప్రపంచానికి కలలో కనిపించిన దానికి, యథార్థత విషయంలో తేడా ఏమిటి? దృష్టిగోచరత జరుగుతుంది గాని అవి నిజమైనవి కావు''. గాఢ నిద్రావస్థ గురించి: 'నేను' ఉన్నాను. నా ఉనికి బాహ్య, లేదా

అంతర వస్తు విషయాలతో సంబంధం లేదు. గాఢ నిద్రలో ఆలోచనలు, భావోద్రేకాలు, ఇంద్రియజ్ఞానం వుండవు. అప్పుడు వున్నదంత, సంపూర్ణశాంతి మాత్రమే. (జాగృతావస్థలో మాత్రమే దానిని గుర్తించడం జరుగుతుంది).

## నిద్ర కాని నిద్రావస్థ

''జ్ఞానులు తురీయ స్థితిలో వుంటారు. నిద్రలో అహం అణచబడుతుంది, జ్ఞానేంద్రియాలు చుఱుకుగా వుండవు. జ్ఞాని యొక్క అహం నశింపజేయబడుతుంది. తన స్వీయ ప్రమేయంతో గాని, తాను కర్త అన్న భావనతోగాని జ్ఞాని ఏ రకమైన ఇంద్రియ కార్యకలాపాలలో పాల్గొనడు. అంటే నిద్రలో వుంటాడు. కాని అదే సమయంలో, నిద్రావస్థలో వలె అతను మైమఱచిన స్థితిలో వుండడు. ఆత్మలో పూర్తిగా జాగృతుడై, నిద్రపోని స్థితిలో వుంటాడు. అంటే, నిద్రకాని నిద్రావస్థలో వుంటాడన్న మాట. అదే ఆత్మ యొక్క తురీయ స్థితి. అప్పుడు తెరపై మూడు అవస్థలు కూడా అగుపడుతున్నప్పటికి, తెరమీద అవి ఏ ప్రభావమూ చూపవు'' అని భగవాన్ అంటారు.

గాఢ నిద్రావస్థలో వ్యక్తికి, భౌతికంగా, మానసికంగా ఏ విషయం యొక్క ఎఱుక కూడ వుండదు. తురీయావస్థలో ఆత్మ యొక్క ఎఱుకలో వుంటాడు. అప్పుడు వస్తు-విషయాలు గాని ప్రపంచం యొక్క ఎఱుకగాని వుండదు. నిత్యసత్యము, ఏకైకము అయిన ఆత్మలో వ్యక్తి స్థిరంగా వుంటాడు. అలాగే ఆత్మను, అనుభవైక

మైన వస్తు-విషయాలను మఱుగుపరిచే శక్తిని మనసుకు కలిగించే మాయ/ అవిద్య, గాఢనిద్రలో వున్న వ్యక్తిని పూర్తిగా కప్పివేస్తుంది. తురీయస్థితిలో, వ్యక్తి మాయను అధిగమించి, అజ్ఞానాన్ని నశింప జేస్తాడు. ఆ విధంగా తురీయావస్థ బాహ్యాంతర విషయాలను గురించిన గ్రహణశక్తిని లేకుండ చేస్తుంది.

భగవాన్ రమణులు "జ్ఞానికి జాగృత్, స్వప్న, నిద్రావస్థలంటూ వుండవు. ఉండేది తురీయ స్థితి ఒక్కటే. కాని, నిద్రపోకుండ నిద్ర పోతాడు, నిద్రలో మెలకువగా వుంటాడు" అని అన్నారు. మెలకువ, స్వప్నావస్థ, గాఢ నిద్రావస్థ, తురీయ స్థితులలో విచిత్ర మేమిటంటే, మొదటి మూడింటిలో, ఒక అవస్థలో వున్న వ్యక్తి మిగిలిన రెండింటిని అనుభవించడు. అంటే ఉదాహరణకు, మెలకువగా వున్న వ్యక్తి కలలు కనడు, నిద్రలో వుండడు. మిగిలిన రెండింటిలోను అదే పరిస్థితి వుంటుంది. కాని, నాల్గవదైన తురీయ స్థితిలో మిగిలిన మూడూ కూడ అంతర్లీనంగా వుంటాయి. సాధారణంగా, మనం "నేను మెలకువలో వున్నాను; నాకు రాత్రి కల వచ్చింది; నిన్న నేను మంచి నిద్రపోయాను" అంటాము. ఈ 'నేను' యొక్క భావన మూడు అవస్థలలోను నిరంతరంగా వుంటుంది. కాని ఈ 'నేను' ఒకే వ్యక్తిని ఉద్దేశించి చెప్పబడింది.

**ఆత్మరూపంలోనే అన్ని అవస్థలు**

"జ్ఞాని విషయంలో ఈ మూడు అవస్థలూ వుండవని దేనిని బట్టి చెప్పగలం?" నేను కలగన్నాను, నేను గాఢనిద్రలో వున్నాను,

నేను మెలకువగా వున్నాను అని అనడంతో నీవు ఆ మూడు అవస్థలలోను, కూడ వున్నానని ఒప్పుకున్నట్లు అవుతుంది. అంటే ఆ సమయాలలో అంతా నీవు వున్నావు. ఇప్పుడు వున్నట్లు నీవు అలాగే వుంటే, నీవు జాగ్రతావస్థలో వున్నట్లు. అది స్వప్నావస్థలో మరుగున పడుతుంది. ఇక గాఢనిద్రలోనికి వెళ్ళేసరికి, ఈ స్వప్నావస్థ మాయమౌతుంది. నీవు అప్పుడు వున్నావు, ఇప్పుడూ వున్నావు, ఎప్పటికీ వుంటావు. సినిమాలో తెర ఎప్పటికీ వుంటుంది. కాని వేర్వేరు చిత్రాలు దానిపై పడి మాయమౌతుంటాయి. ఏదీ తెరపై అట్లాగే వుండదు. అదే విధంగా నీవు ఆత్మ రూపంగా అన్ని అవస్థలలోనూ వుంటావు.

"మనం గుర్తించవలసినది మరొకటి ఏమిటంటే, గాఢ నిద్రావస్థలో వ్యక్తికి శరీరం, మనసుతో సంబంధం వుండదు. అలాగ వుంటామని అనం కూడ. కాని మెలకువ, స్వప్నావస్థలలో అలాగ కాదు. వ్యక్తి తనకు శరీరము, మనసూ, వున్నాయని నమ్మినప్పుడు, సంక్లిష్ట సమ్మిశ్రం యొక్క ఎఱుక లేనప్పుడు వాటితో కలసిన ఉనికి ఎలా సాధ్యమౌతుంది? మనం గాఢ నిద్రావస్థ (సుషుప్తి)లో శరీరం, మనసులతో సంబంధం లేకుండ వుంటాం. కాని ఇతర రెండు అవస్థలలో వాటితో కలిసి వుంటాం. మరి శరీరంతో ఒకటైతే, సుషుప్తిలో శరీరం లేకుండ ఉనికి ఎలా వుంటుంది? మనకు బాహ్యమైన దాని నుండి మనం వేరు చేసుకొనగలం కాని మనతో ఒకటైన దాని నుండి అలాగ చేయడం వీలు కాదు. అందుకే అహంత, శరీరం ఒకటి కాదు. ఈ విషయాన్ని జాగృతావస్థలో

అవగాహన చేసుకోవాలి. దానిని గ్రహించడానికే అవస్థాత్రయ విచారణ అవసరమౌతుంది'' అని మహర్షి అంటారు.

అవస్థాత్రయ విచారణతో వున్నది ఒకటే స్థితి అని, అది చైతన్యమని తెలియవస్తుంది. మూడు అవస్థలు 'నిజంగా' నిజమైనవి కావు. చైతన్యమొక్కటే యథార్థమైనది. చైతన్యంతో కలిసిన మెలకువను మనం జాగృతావస్థ అంటాము. అలాగే, చైతన్యంతో కూడిన స్వప్నం, స్వప్నావస్థ, చైతన్యంతో కూడిన నిద్ర, నిద్రావస్థగా చెల్లుబాటు అవుతున్నాయి.

(సమాప్తం)

---

*(24వ పేజీ తరువాయి)*

శివుడాయనకు కైవల్యం ప్రసాదిస్తాడు. జగన్మాతకు కోపం కలుగుతుంది. ఈ సంఘటనను సంస్మరిస్తూ 'తిరుఉడల్' ఉత్సవాన్ని ఘనంగా జరుపుతారు. ఆ ఉత్సవ దృశ్యాలూ, భక్తుల ఆనందమూ దేవతలు సహితమూ చూడదగ్గ విశేషాలు.

'పంచభూతస్థలాల'లో అరుణాచలము కేంద్ర స్థానము ఆక్రమిస్తుంది. ఆరు 'సదాధారాల్లో' అరుణాచలం నడిబొడ్డు. 'ముక్తి స్థలాలు'గా ప్రసిద్ధి కెక్కిన నాలుగు క్షేత్రాలలో, అరుణాచలమును స్మరిస్తే చాలు ముక్తి లభిస్తుంది అని శాస్త్ర వాక్యము. మోక్ష ప్రదానము చేయుటకు వలయు లక్షణములన్నీ అరుణాచలములో మూర్తీభవించి వున్నవి. (సశేషం)

# The Unity of Surrender and Self-Enquiry-Part 3

Prof. K. Swaminathan

Let us have a closer look at the practice of self-enquiry, and focus attention on the large overlap that exists between enquiry and surrender. Ramana's advice on self-enquiry was clear, simple and direct, but like his advice on surrender, it has often been misunderstood and misrepresented. The easiest way to avoid errors is to remember three simple but fundamental tenets of Ramana's teachings; firstly, that we are all Realised here and now, and that the only purpose of sadhana is to remove the idea that we are not; secondly, there is no individual self to extinguish, because the individual self never at any time existed; and thirdly, no amount of mental sadhana is helpful because the mind cannot do anything except extend the frontiers of its own ignorance. If an awareness of these points is continually maintained, then the most obvious errors in practice can be avoided.

One immediately sees that concentration on a point in the body is counter-productive because it involves mental effort. One can also eliminate the idea that self-enquiry is a mantra or an exercise in self-analysis because both of these approaches involve mental activity. On a more subtle level, if one maintains an awareness that the individual self at no time ever exists, then one can avoid the dangerous but often deeply-rooted notion that self-enquiry involves one self looking for another self. To cut through the entanglements of these and similar misconceptions, and to find out what positive practical advice Ramana had to offer on self-enquiry, one cannot do better than go back to the words of Ramana

himself. In Maharshi's Gospel he says that " The purpose of self-enquiry is to focus the entire mind at its source."(p.48). The purpose of this focussing is the same as that which has just been outlined for the practice of surrender. According to Ramana, the mind is only a collection of ignorant ideas, and unless one steps completely outside this mental realm by keeping attention on the being from which the mind emerges, then the ignorance and the wrong ideas will inevitably continue.

It is important to note that Ramana never explains self-enquiry as a practice by which an individual self is eliminated, he always phrases his advice to indicate that when one looks for the source of the mind or the ego, then both disappear, and it is discovered that neither of them ever existed. This stepping outside the mind is as crucial to an understanding of self-enquiry as it is to an understanding of surrender. In a passage in Talks he says: "The fact is that the mind is only a bundle of thoughts. How can you extinguish it by the thought of doing so or by a desire. Your thoughts and desires are part and parcel of the mind. The mind is simply fattened by new thoughts rising up. Therefore it is foolish to attempt to kill the mind by means of the mind. The only way to do it is to find its source and hold on to it." (p. 463).

This finding the source and holding on to it is the beginning, end and purpose of self-enquiry. The precise method is simple and well-known. When thoughts arise, one does not allow them to develop, one asks oneself the words, "To whom do these thoughts occur?" and the answer is "to me," and then the question occurs, "then who am I? What is this thing in me which I keep calling I ?" By doing this practice, one is shifting attention from the world of thoughts to the

being from where the thought and the thinker first emerged. The transfer of attention is simply executed, because if one holds on to the feeling "I am" the initial thought of 'I' will gradually give way to a feeling of 'I', and then sooner or later, this feeling "I am" will merge into being itself, to a state where there is no longer either a thinker of the thought 'I' or a feeler of the feeling "I am"; there will only be being itself. This is the stage where attention to the feeling of "I am" has merged with the being from which it came, so that there is no longer the dualistic distinction of a person giving attention to the feeling of "I am". There is only being and awareness of being.

